

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

09 సెప్టెంబర్ 2025 పేజీలు : 08 మంగళవారం


అరుణ వెచ్చని కౌగిలిలో..

ఉలిక్కిపడ్డ నెల్లూరు జిల్లా

# ఐపీఎస్‌లు

నెల్లూరు బ్యూరో, మేజర్‌న్యూస్ :

రాష్ట్రంలో గిత్వాని కేసులో ఐపీఎస్‌లు చిక్కుకున్న విషయం తెలిసిందే. అది మరవక ముందే నెల్లూరు జిల్లాలో రౌడీషీటర్లతో అనువుగా చణువుగా ఉన్న అరుణ అనే లేడీ డాన్ కేసులో ఐపీఎస్‌లు ఉండడం జిల్లాలో సంచలనం రేపుతోంది. సహజంగా నెల్లూరు జిల్లా ప్రశాంతతకు మారు పేరు. ఐపీఎస్‌లు సైతం తన ఉద్యోగ విధి నిర్వహణలో సంహగర్జన చేసి పోలీసు ప్రతిష్టను రాష్ట్రంలోనే నెల్లూరు పేరు లిఖితమయ్యేటట్లు చేశారు. నిజాయతీకి మారుపేరుగా.. అసాంఘిక శక్తులను ఉక్కుపాదంతో అణిచి వేసి జిల్లా ప్రజల మనసును చూరగొన్నారు. జిల్లాలో ఎస్పీలుగా పని చేసిన జస్పాల్ సింగ్, శ్రీనివాసరెడ్డి, సింథిల్ కుమార్, పీహెచ్‌డీ రామ కృష్ణలు జిల్లా ప్రజల మనసును చూరగొని పోలీసు శాఖకు వన్నె తెచ్చారు. ఇలాంటి ప్రఖ్యాతగాంచిన ఉద్దండులు పని చేసిన ఈ జిల్లాలో స్వయంగా ఐపీఎస్‌లే నేర చరితులతో కరసాలాడడం జిల్లాను ఒక్కసారిగా ఉలిక్కిపాటికి గురి చేసింది. ఇప్పుడు వచ్చే ఐపీఎస్‌లతో పోలీస్తే వృత్తే దైవంగా భావించే కానిస్టేబుళ్లే మేలు అనే భావన ప్రజల్లో, ప్రజాప్రతినిధులలో నెలకొంది. ఇటీవల కాలంలో జిల్లాకు విచ్చేసే ఐపీఎస్‌లు కొంత మంది. సంపాదనే లక్ష్యంగా పని చేస్తుండడంతో పోలీసు శాఖ పనితీరు అటకమీదకు ఎక్కినట్లయింది. గతంలో అసాంఘిక శక్తుల కదలికల పట్ల నిఘా ఉండేది. ఇంటలిజెంట్స్, స్పెషల్ బ్రాంచ్ పోలీసులు జిల్లా ఎస్పీకి కుడి, ఎడమ భూజాలుగా పని చేసేవారు. ఇప్పుడు ఐపీఎస్‌ల పనితీరులో నాణ్యత లోపించడంతో విధి నిర్వహణలో నిర్లిప్తత

-మిగతా 2లో





రెవెన్యూ అధికారులకు

# గదుల కొరత



నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :

నగర పాలక సంస్థ కార్యాలయంలో పని చేస్తున్న రెవెన్యూ అధికారులకు గదులు లేకపోవడం విశేషం. నగరపాలక సంస్థలో రెవెన్యూ, టౌన్‌ప్లానింగ్, పబ్లిక్ హెల్త్, ఇంజనీరింగ్, అకౌంట్స్, ఎస్టాబ్లిష్మెంట్, పలు విభాగాలు ఉన్నాయి. వాటిలో కీలకమైన విభాగంలో ఒకటైన రెవెన్యూ విభాగానికి సంబంధించి రెవెన్యూ అధికారులకు గదుల లేక వారు కార్యాలయంలో ఎక్కడుంటున్నారో ప్రజలకు తెలియని పరిస్థితి. నగరపాలక సంస్థలో ఇద్దరు రెవెన్యూ అధికారులు, 10 మంది

-మిగతా 2లో

# ముస్లిం ద్రోహి చంద్రబాబు

తీవ్రస్థాయిలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణి ధ్వజం



రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో మౌజన్ , ఇమామ్ లకు గౌరవ వేతనం పెంచుతానని చెప్పి 14 నెలల కనీసం వేతనాలు ఇవ్వలేదని ముస్లింల ద్రోహిగా ఆయన మారారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీమంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి విమర్శించారు.

వివరాలు 2లో

వచ్చే అర్జీలకు సత్వర

# పరిష్కారం చూపాలి

జిల్లా కలెక్టర్ ఆనంద్



ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో స్పందనలో పలు సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

వివరాలు 2లో

రోడ్డుకిరువైపులా ఉండే

# షాపులు తొలగించండి

కమిషనర్ వైఓ నందన్



నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :

నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ స్థానిక ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రోడ్డు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలో రోడ్డుకు ఇరువైపులా ఏర్పాటు చేసి ఉన్న షాపులను సోమవారం పరిశీలించారు. అనుమతులు లేకుండా అక్రమంగా రోడ్డు వెంబడి షాపులను ఏర్పాటు చేయకూడదని, వెంటనే తొలగించే చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ భానుశ్రీ, ప్లానింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

### జిల్లా ఎస్పీ కృష్ణకాంత్



**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :** జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లోని ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీఆర్‌జిఎస్) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ సోమవారం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాదుదారులతో ఎస్పీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో 109 ఫిర్యాదులు స్వీకరించినట్లు ఎస్పీ తెలియజేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదులపై త్వరితగతిన స్పందించి చట్ట ప్రకారం విచారణ జరిపి న్యాయం జరిగే విధంగా పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి సిహెచ్ రామారావు, లీగల్ అడ్వైజర్ టీ.శ్రీనివాసులు రెడ్డి, ఎస్బి డిఎస్పి శ్రీనివాస రావు, డిఆర్‌సీబీ సిఐ రామారావు, ఎస్బి-2 సీఐ శ్రీనివాసరెడ్డి, వెల్ఫేర్ ఆర్ఐ రాజారావు, కంప్లైంట్ సెల్ సిబ్బంది పాల్గొన్నారు.

**వచ్చిన ఫిర్యాదుల్లో కొన్నిలా..**

◆ సంతపేట పరిధికి చెందిన మహిళను, తన స్నేహితురాలు మాబ్జాన్ ద్వారా నెల్లూరు టౌన్‌కు చెందిన శివశంకర్, సునయన అనే వారిని పరిచయం చేసి, ప్రభుత్వ శాఖలో ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి, రూ.6.56 లక్షల నగదు తీసుకొని ఉద్యోగం ఇప్పించలేదని, మోసపోయానని విచారించి న్యాయం చేయాలని, అదేవిధంగా కావలి టౌన్ పరిధికి చెందిన వ్యక్తిని, అదే ప్రాంతానికి చెందిన నవీన్ కుమార్ అనే వ్యక్తి హైదరాబాదులో సాఫ్ట్వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి రూ.11 లక్షలు నగదు తీసుకొని మోసం చేశాడని, విచారించి న్యాయం చేయాలని కోరారు.

◆ సంగం పరిధికి చెందిన వ్యక్తి ద్వారా గుంటూరుకు చెందిన సయ్యద్ వారిస్, సాంబశివరావులు కౌన్సెలింగ్ కెరీర్ డెవలప్మెంట్ ఆఫీసర్ ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి, నెల్లూరుకు చెందిన ఏడుగురు వద్ద నుండి 36 లక్షలు నగదు తీసుకొని నకిలీ ఫేక్ అపాయింట్మెంట్ ఆర్డర్స్ ఇచ్చారని, ఉద్యోగాలు కల్పించకుండా నగదు తిరిగి ఇవ్వకుండా మోసం చేశారని, విచారించి న్యాయం చేయాలని కోరారు.

◆ ఓజిలి పరిధికి చెందిన మహిళను, హైదరాబాదులో ఉద్యోగాలు చేస్తున్నప్పుడు తన చిన్ననాటి స్నేహితులని, కావలి సమీపాన ఉన్న జలదంకి చెందిన శివారెడ్డి అనే వ్యక్తి ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని నమ్మించి, ప్రేమ పేరుతో శారీరకంగా కలిసి ఉన్నట్లు, ప్రస్తుతం పెళ్లికి నిరాకరిస్తున్నాడని, విచారించి న్యాయం చేయాలని కోరారు.

◆ బుచ్చి పరిధికి చెందిన వ్యక్తిని, అవింత్ సింగ్ అనే వ్యక్తి ఓ ప్రముఖ బ్యాంకులో కస్టమర్ అని ఫోన్ చేసి, క్రెడిట్ కార్డు మీకు జారీ అయిందని, మూడు లక్షల వరకు లిమిట్ ఉందని ఆశ చూపించి, తన వ్యక్తిగత సమాచారం తీసుకుని, తన అకౌంట్లో నుండి 1,21,480 రూపాయలు నగదు కాజేసినట్లు, అంతేకాకుండా తన అకౌంట్లు, ఏటీఎం కార్డులు అన్ని బ్లాక్ అయినట్లు, మోసపోయానని, విచారించి న్యాయం చేయాలని కోరారు.

◆ ఏఎస్ పేట పరిధికి చెందిన వృద్ధుని తన కొడుకు కోడలు తన జీవనోపాధి గురించి పట్టించుకోకుండా, తన పేరు మీద ఉన్న ఆస్తిని వినియోగించుకోనీయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, కుటుంబ పోషణ కూడా ఇబ్బందిగా ఉందని విచారించి న్యాయం చేయాలని కోరారు.

◆ వేదాయపాలెం పరిధికి చెందిన మహిళను తన భర్త చెడు వ్యసనాలకు బానిసై చిత్రహింసలకు గురి చేస్తున్నట్లు, తనని తన బిడ్డలను కూడా పట్టించుకోవడం లేదని, దాడి చేస్తూ వేధిస్తున్నాడని, విచారించి న్యాయం చేయాలని, అదేవిధంగా నెల్లూరు రూరల్ పరిధికి చెందిన మహిళను తన భర్త కుటుంబం గురించి పట్టించుకోవడం లేదని, తన భర్త వివాహేతర సంబంధం పెట్టుకొని తన భర్తకు తన అత్తమామలు కూడా తోడ్పాటు అందిస్తున్నారని, ఇబ్బందులకు గురి చేస్తున్నారని కౌన్సిలింగ్ నిర్వహించి తన కుటుంబాన్ని చక్కదిద్దాలని కోరారు.

# వచ్చే అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి



### జిల్లా కలెక్టర్ ఆనంద్

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఒ.ఆనంద్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, ఇతర అధికారులతో కలసి నిర్వహించి పలు సమస్యలపై ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజల నుండి వచ్చిన సమస్యలను నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తున్న దృష్ట్యా, అర్జీల పట్ల మానవత్వంతో కూడిన సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ముఖ్యంగా రీ ఓపెన్ అవుతున్నటువంటి కేసులలో రెవెన్యూ అధికారులు అత్యంత జాగ్రత్తగా పరిష్కారం చూపాలన్నారు.

**ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 515 అర్జీలు**

కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి మొత్తం 515 అర్జీలు అందాయి. వీటిలో ఎక్కువగా రెవెన్యూ శాఖకు సంబంధించి 221, పోలీస్ శాఖకు 71, మున్సిపల్‌శాఖకు సంబంధించి 46, సర్వేకు 31, పంచాయతీరాజ్ శాఖకు 41 అర్జీలు అందాయి. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ విజయ్ కుమార్, డిఆర్‌డిఎ పిడి నాగరాజ కుమారి, డిపిఓ శ్రీధర్ రెడ్డి, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, డ్వామా పిడి గంగా భవాని, హార్టికల్చర్ ఏడి సుబ్బారెడ్డి, విద్యుత్ ఎస్‌ఈ విజయన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రసన్న బెయిల్ పిటిషన్ 11కు వాయిదా

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి పెట్టుకున్న యాంటిసిపేటరీ బెయిల్ దరఖాస్తును రాష్ట్ర హైకోర్టు ఈనెల 11కు వాయిదా వేసింది. ప్రసన్న కుమార్ రెడ్డి 4వ తేదీన పెట్టుకున్న అర్జీని 8వ తేదీకి విచారణ నిమిత్తం కోర్టు వాయిదా వేసింది.

అయితే సోమవారం విచారణ జరుగుతుందని ఆయన వర్గీయులు ఆశించగా 11న విచారణకు వాయిదా వేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.

## అరుణ వెచ్చని కౌగిలిలో.. ఐపీఎస్‌లు

(మొదటి పేజీ తరువాయి)



నెలకొంది. అరుణ అనే సాధారణ మహిళ నలుగురు రౌడీ గ్యాంగ్‌లతో సంబంధాలు కలిగి ఉండడం అనేది సాధారణమైనప్పటికీ.. ఒక పోలీసు ఐపీఎస్ ఉన్నతాధికారులతో సరసాలు, సరదాలు సాగించడం వారి పనితీరు పట్ల జిల్లా ప్రజల్లో అసహనం నెలకొంది. అధికారంలోకి వచ్చిన కొత్త ప్రభుత్వం ఇచ్చిన హామీలతో శాంతి భద్రతలు గాడిలో పడుతాయన్న నమ్మకం ప్రజల్లో కలిగించింది. అయితే ప్రశాంతమైన నెల్లూరు జిల్లాలో వరుస హత్యలు చోటు చేసుకోవడం, ఏకంగా ఎమ్మెల్యే హత్యకే ప్రణాళికను రూపొందించడం, జిల్లాలో కరుడుగట్టిన నేరస్తుడు జీవిత ఖైదు అనుభవిస్తున్నప్పటికీ పెరోల్‌పై రావడం.. ఆయన ఉన్న హాస్పిటల్ గదిలో అరుణ అనే మహిళ సరసాలు చేయడం.. ఆ వీడియోలు బయట ప్రపంచానికి రావడంతో పోలీసు శాఖపై ఉన్న అత్యుత్తమ గౌరవానికి మసకబారినట్లు అయింది. నేరస్తులతో చేతులు ఎవరు కలిపినా.. క్రమశిక్షణ రాహిత్యం కింద చర్యలు తీసుకోవాల్సి ఉంది. కానిస్టేబుళ్లు, ఎస్ఐ, సీఐ, డీఎస్పీస్థాయి అధికారులు చిన్నపాటి తప్పుల్లో చిక్కుకుంటే వారిపై చర్యలు తీసుకునే ప్రభుత్వం.. ఐపీఎస్‌లపై కూడా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## రెవెన్యూ అధికారులకు గదుల కొరత

(మొదటి పేజీ తరువాయి)

రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు ఉన్నారు. అయితే నగరపాలక సంస్థకు రాబడి తెచ్చే విభాగమైన రెవెన్యూకు అధికారులు ఎక్కువ మంది ఉన్నప్పటికీ, వారికి అవసరమైన గదులు లేకపోవడం విశేషం. వారికే గదులు కేటాయిస్తే వారికి సంబంధించిన రికార్డులు ఆ గదిలో భద్రపరచుకునే అవకాశం ఉంది. అదేవిధంగా ప్రజలకు వారు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండే అవకాశం కూడా ఉంటుంది. ఇంటి పన్నులకు సంబంధించి ప్రజలకు ఏవైనా సందేహాలుంటే, వారికి కేటాయించిన గదుల్లో రెవెన్యూ అధికారులు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు పరిష్కరించగలరు. ప్రస్తుతం గదుల కొరత వల్ల రెవెన్యూ అధికారులు, ప్రజలకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండలేని పరిస్థితి ఏర్పడింది. ఇకనైనా అధికారులు నగరపాలక సంస్థలో రెవెన్యూ అధికారులకు గదులు కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ముస్లిం ద్రోహి చంద్రబాబు

### తీవ్రస్థాయిలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు కాకాణి ధ్వజం




**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో మౌజన్, ఇమామ్‌లకు గౌరవ వేతనం పెంచుతానని చెప్పి 14 నెలల కనీసం వేతనాలు ఇవ్వలేదని ముస్లింల ద్రోహిగా ఆయన మారారని వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాజీమంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి విమర్శించారు. నెల్లూరు కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జరుగుతున్న గ్రీవెన్స్ డేలో మస్జీద్‌ల, పర్యవేక్షణ ప్రార్థనలు నిర్వహించే ఇమామ్, మౌజన్ లకు గౌరవ వేతనం వెంటనే చెల్లించాలని కోరుతూ ఎమ్మెల్సీ పర్వత్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డితో కలిసి వినతి పత్రం అందజేశారు. జిల్లా నలుమూలల నుండి భారీగా ఇమామ్ లు, మౌజన్ లు తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగన్మోహన్ రెడ్డి గముఖ్యమంత్రిగా మసీదుల పర్యవేక్షణ ప్రార్థనలు చేసేటువంటి మౌజన్ లకు 5వేలు, ఇమామ్‌లకు 10 వేల రూపాయలు గౌరవ వేతనం అందించారన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర్నుంచి 14 నెలల నుండి ఇమామ్లకు, మౌజన్లకు గౌరవ వేతనం అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఖలీల్ అహ్మద్, సమీర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ నగర నూతన ఇంటి పనులు ప్రారంభం



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** చేజర్ల మండలం ఆదురుపల్లి సచివాలయంలో హౌసింగ్ ఏఈ ప్రకాష్ సోమవారం ఇళ్ల పట్టాల లబ్ధిదారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని ఆదురమ్మ గుడి వద్ద గతంలో ఎన్టీఆర్ నగరములు పథకంలో ఇచ్చిన ఇళ్ల పట్టాలను గుర్తుచేశారు. లబ్ధిదారులు స్వయంగా ఇల్లు కట్టుకోవచ్చు లేదా మేస్త్రి, కాంట్రాక్టర్ల ద్వారా కట్టించుకున్నా సరే, ప్రభుత్వ నిధులు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయని ఆయన తెలిపారు. ఇప్పటికే 19 మంది అర్హులను గుర్తించామని, బుధవారం నుంచి ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. అదేవిధంగా ఆదురుపల్లి కాలనీలో పట్టాలు పొందిన వారు ఇల్లు కట్టుకోవచ్చా అని ప్రశ్నించగా, అక్కడి ప్లాట్లు జాతీయ రహదారి 67లోకి పోతున్నందున ఆ పట్టాలను ఆదురమ్మ ప్రాంతానికి ట్రాన్స్‌ఫర్ చేసుకుని ఎమ్మార్వో కార్యాలయం నుండి పొజిషన్ సర్టిఫికెట్లు తెచ్చుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియ పూర్తి చేసిన తరువాత లబ్ధిదారులు కొత్త ప్రదేశంలో ఇళ్ల నిర్మాణం చేపట్టవచ్చు. ఇక జాతీయ రహదారి 67లో 60 ఇళ్ల స్థలాలు రహదారిలో పోతుండగా, వాటిని ఇచ్చి మూడు సంవత్సరాలు గడిచినా ఇప్పటివరకు పట్టా ట్రాన్స్‌ఫర్ పనులు జరగలేదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ఆ పట్టాలను ఆదురమ్మ ప్రాంతంలో బదిలీ చేసి ఇళ్ల నిర్మాణానికి అనుమతివ్వాలని తహసిల్దార్‌ను లబ్ధిదారులు కోరుతున్నారు.

# యూరియా వాడకంపై రైతులకు అవగాహన సదస్సు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని పొంగూరు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఏఈఓ వెంకటేశ్వర్లు, వీహెచ్‌ఏ విజయమ్మ, వీఆర్వో రాజశేఖర్, పకృతి వ్యవసాయం యూనిట్ ఇన్చార్జి బాలకిషోర్ పంటలకు యూరియా వాడకంపై రైతులకి అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వీహెచ్‌ఏ విజయమ్మ మాట్లాడుతూ.. యూరియా ఎక్కువ మోతాదులో వాడడం ద్వారా నత్రజని శాతం అధికమవడం వల్ల చౌడు భూమి మారే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని క్రమంగా నేల మొద్దు బారడం తోపాటు పంటల దిగుబడి కూడా తగ్గుతుంది దీనివల్ల రైతులు ఎక్కువ శాతం నష్టపోయే అవకాశం ఉందని అన్నారు అదేవిధంగా కార్యక్రమంలో పకృతి వ్యవసాయం యూనిట్ ఇన్చార్జి బాలకిషోర్ మాట్లాడుతూ.. యూరియా బదులుగా ప్రధాన పంటకు ముందు పీఎండీఎస్ విత్తనాలు తొలకరి వర్షాలకు ముందు అంటే ప్రధాన పంటకు ముందు 30 రకాల జిలుగులు, జనుములు, పిల్లి పెసర్లు, ఆవాలు, సజ్జలు, రాగులు, మొక్కజొన్న విత్తనాలు, మొదలైన విత్తనాలను వేసుకోవడం ద్వారా నేలలో కర్బన శాతం పెరగడమే కాకుండా, వివిధ రకాల వేరు వ్యవస్థల ద్వారా భూమి బాగా గుల్లబారుతుంది. తద్వారా ప్రధాన పంటకు వాడే ఎరువులు మోతాదు తగ్గి పిండి మందుల శాతం సగానికి పైగా తగ్గి రైతులకు అధిక దిగుబడులు సాధించవచ్చు కనుక ప్రతి ఒక్క రైతు పై తెలిపిన పద్ధతులు పాటించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖాదర్ పూర్ ఐసిఆర్ పి.నవ్య, వెంకట సుధ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అధిక యూరియా వినియోగంపై అవగాహన సదస్సు

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** యూరియా అధిక వినియోగం పట్ల రైతులకు అవగాహన సదస్సు జరిగింది. సోమవారం పొట్టెంపాడు గ్రామంలో ఈ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నందు ఈ అంశం పైన రైతులకు అధిక మోతాదులో యూరియా వినియోగం పై వివరించారు. అగ్రికల్చర్ ఆఫీసర్ జోత్స్న రాణి మాట్లాడారు. అధిక యూరియా వాడకం వలన కలిగే దుష్ప్రభావాలను గురించి రైతులకు క్షేత్రస్థాయిలో వివరించారు. పంటలపై నేల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా భూగర్భ జలాల్లో నైట్రేట్లు పెరిగి శిశువులు, చిన్న పిల్లలకు ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. పర్యావరణ కాలుష్యం జరుగుతుందని తద్వారా మానవాళికే కాకుండా జీవారసులకు నష్టం వాటిల్లుతుందని అగ్రికల్చర్ ఆఫీసర్ పేర్కొన్నారు. రైతులు తగిన మోతాదు మేరకే యూరియా ఎరువులను ఉపయోగించాలని ఆమె రైతులకు సూచించారు. ఇందుకూరుపేట సబ్ డివిజన్ ప్రకృతి వ్యవసాయ కో ఆర్డినేటర్ మాట్లాడారు. సేంద్రియ వ్యవసాయ పద్ధతులు, సేంద్రీయ వ్యవసాయం వలన ఉపయోగాలు గురించి అవగాహన కల్పించినారు. నివాస గృహాల్లో పెరట్లో కూరగాయలు,ఆకు కూరలను క్రిమి సంహారకాలు వాడకుండా సేంద్రియ పద్ధతిలో పండించాలన్నారు. ఇలా చేయడం మూలంగా రోగాల బారిన పడకుండా ఉండడమేరుచికరమైన, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవచ్చునని తెలియజేశారు. సేంద్రియ ఎరువులైన పశువుల ఎరువు, పచ్చిరొట్ట ఎరువులను భూమిలో కలియదున్ని భూసారాన్ని పెంపొందించాలన్నారు. తదుపరి ఆసక్తి గల రైతులకు నవధాన్యాలు సంచులను పంపిణీ చేయడం జరిగింది. వ్యవసాయ విస్తరణాధికారి దేవరాజ్, వ్యవసాయ సహాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




## అనధికారిక పొగాకు కొనుగోళ్లకు అనుమతులు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** అధికంగా పండించిన, అనధికారికంగా పండించిన పొగాకు అమ్మకమునకు భారత వాణిజ్య, పారిశ్రామల శాఖ అనుమతి ఇవ్వడం జరిగిందని డిసిపల్లి ఆక్షన్ సూపర్డెంట్ జి.రాజశేఖర్ సోమవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ ఆదేశాలు ప్రకారం పొగాకు బోర్డు అనుమతించిన పరిమితిలో 10శాతం అధిక ఉత్పత్తి వరకు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా సాధారణ సర్వీస్ చార్జీతోను, 11శాతం నుండి 20శాతం అధిక ఉత్పత్తి వరకు సాధారణ సర్వీస్ ఛార్జీ (1శాతం)తోపాటు అదనపు సర్వీస్ ఛార్జ్ 2శాతం, కిలోకి రూ 1.00 చొప్పున, 20శాతం పైన అధిక ఉత్పత్తి అమ్మకమునకు సాధారణ సర్వీస్ ఛార్జ్ (1శాతం) తోపాటు అదనపు సర్వీస్ ఛార్జ్ 3శాతం, కిలోకి రూ.1.00 అపరాధ రుసుము ఉంటుందని తెలియజేశారు. అధికంగా పండించిన పొగాకు అమ్మకాలు ప్రారంభించబడినాయని రైతులు పొగాకు బోర్డును సంప్రదించి అధికంగా పండించిన పొగాకు అమ్మకంనకు దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు ఒక్కసారి మాత్రమే స్వీకరించబడతాయని, కావున రైతులు వారి వద్ద ఎంత అధిక పొగాకు ఉందో చూసుకొని ఒకేసారి దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. అలాగే వాణిజ్య సరళిలో పెంచే నారుమడికి అందరూ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, లేనియెడల పొగాకు బోర్డు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారని, అటువంటి రిజిస్ట్రేషన్ చేసుకోని నారుమడి రైతులు వద్ద ఎవరు నారు కొనుకోలు చేయబడదని, వాణిజ్య సరళిలో నారు కొన్న రైతులకు తప్పకుండా రసీదు ఇవ్వాలని తెలియజేశారు.

## స్వామిత్వ సర్వే ను బాధ్యతగా నిర్వహించాలి : ఆత్మకూరు డిఎల్‌డిఓ

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వామి త్వ సర్వేను సర్వే బృందం బాధ్యతగా నిర్వహించాలని ఆత్మకూరు డిఎల్‌డిఓ టి.రమణయ్య పేర్కొన్నారు. ఆయన సోమవారం ఉదయగిరి మండలంలో జరుగుతున్న సర్వేలు పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ, అర్బన్, సెమీ అర్బన్ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజల ఇంటి స్థలాలు ఖాళీ స్థలాలకు ఎలాంటి పత్రాలు లేకపోవడంతో ప్రభుత్వమే స్వయంగా సర్వే నిర్వహించి ఇంటి కొలతలు స్థలాల కొలతలు సేకరించి వారికి హక్కు పత్రం లాగా వారి ఆస్తి వివరాలు పొందుపరిచి కార్డు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్డు ద్వారా భవిష్యత్తులో ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు బ్యాంకుల ద్వారా తనకా పెట్టి రుణాలు పొందవచ్చునన్నారు. రిజిస్ట్రేషన్లు చేయించుకోవచ్చునన్నారు. ఈ సర్వేకు ప్రజలు కూడా తమ సిబ్బందికి సహకరించాలన్నారు. స్వామిత్వ సర్వ ద్వారా ఇచ్చే కార్డు యజమానికి భరోసా లాంటిది అన్నారు. ఈయన వెంట ఎంపీడీవో అప్పాజీ డిప్యూటీ ఎంపీడీవో కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు నారాయణ స్కూల్‌ని సందర్శించిన వీబీఆర్




**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** కర్నూలు నగరంలోని లక్ష్మీ గార్డెన్ ప్రాంతంలో ఉన్న నారాయణ ఇంగ్లీష్ మీడియం ఏ-క్యాంప్ బ్రాంచ్‌ను సోమవారం నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయ భాస్కర్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించి వేమిరెడ్డికి ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం ఆయన పాఠశాలలోని తరగతి గదులను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరాతీశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడంతో పాటు, క్రీడా పోటీలు, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు, నిర్వహించాలని, అలాగే క్రమం తప్పకుండా యోగా తరగతులను నిర్వహించేలా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఏజీఎంలు డీజీఎంలు ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వీఎస్‌యూలో జాతీయ విద్యా విధానంపై అవగాహన ర్యాలీ




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ప్రాంగణంలో జాతీయ విద్యా విధానం (ఎన్‌ఈపి) పై అవగాహన కల్పించేందుకు ర్యాలీని ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత జెండాను ఊపి ర్యాలీకి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 'జాతీయ విద్యా విధానం విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడుతుంది. ఇది పాఠ్యాంశాలకు మాత్రమే పరిమితం కాకుండా నైపుణ్యాభివృద్ధి, పరిశోధన, సృజనాత్మకత, ప్రాయోగిక జ్ఞానంపై దృష్టి సారిస్తుంది. ఉపాధ్యాయులు ఈ మార్పులను స్వీకరించి విద్యార్థులను భవిష్యత్తు సవాళ్లకు సన్నద్ధం చేయాలి' అని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. విజయ మాట్లాడుతూ.. విద్యార్థులు ఈ విధానాన్ని సద్వినియోగం చేసుకొని నైపుణ్యాలు, పరిశోధన, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని తెలిపారు. ఎన్ఈపీ నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్.మధుమతి మాట్లాడుతూ.. 'ఈ విధానం మల్టీడిసిప్లినరీ విద్యావకాశాలు, కోర్సుల ఎంపికలో సౌలభ్యం కల్పించడంతోపాటు గ్రామీణస్థాయి వరకు ఉన్నత విద్యను అందుబాటులోకి తెస్తుంది' అని వివరించారు. యూటీఎస్ ఏహెచ్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ జి.విజయలక్ష్మి మాట్లాడుతూ, యూటీఎస్ ఏహెచ్ కార్యక్రమం ద్వారా విశ్వవిద్యాలయాలు విద్యతోపాటు సమాజ సేవా కార్యక్రమాలలోనూ ముందుండాలి. ఎన్ఈపి ఈ దిశగా కీలకపాత్ర పోషిస్తుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య సుజా ఎస్.నాయర్, డాక్టర్ శ్యాం భగ వాన్, డాక్టర్ బి.వి. సుబ్బారెడ్డి, డా. జోష్ణతోపాటు విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు. జాతీయ విద్యా విధానం (ఎన్ఈపి)పై నినాదాలు చేస్తూ వివిఎస్‌యు ప్రాంగణం నుండి కాకుటూరు గ్రామం వరకు ర్యాలీ కొనసాగింది.

# మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం చింతలపాలెం బీసీ కాలనీవాసులు గడచిన మూడు నెలల నుండి ఒక్కడు నీటి కోసం అధికారులు ప్రజాప్రతినిధుల చుట్టూ తిరగలేక విసిగిపోయి సోమవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. కార్యాలయం ఎదుట బైఠాయించి త్రాగునీరు ఇచ్చి ప్రాణాలు కాపాడండి అంటూ కార్యాలయం ఎదుట బైఠాయించి ప్లకార్డులను ప్రదర్శిస్తూ నినాదాలు ఇచ్చారు మేము మనుషులమే అంటూ సమాజంలో మేము బ్రతుకుతున్నామని మాపై ఎంతటి నిర్లక్ష్యం కూడదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో సంవత్సరాలుగా మేము ఇక్కడ ఉన్నప్పటికీ ఎంతో మంది అధికారులు ప్రజాప్రతినిధులు వస్తున్నారు వెళ్తున్నారు తప్ప ఒక్క సమస్యను కూడా పరిష్కరించలేదని వారు వాపోతున్నారు కనీసం గుక్కెడు నీటి కోసం ఎంతోకాలంగా పోరాటం చేయాల్సిన పరిస్థితిలో ఏర్పడ్డాయని వారు తెలిపారు నాయకులు ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ మా సమస్యలను వదిలేస్తున్నారని కనీసం అధికారులు అయినా పట్టించుకోని పరిష్కరించాలని వారు వేడుకుంటున్నారు. అనంతరం ఎంపీడీఓకు వినతిపత్రం అందజేయగా ఆయన స్పందించి రెండు మూడు రోజుల్లో మీ సమస్యను పరిష్కరిస్తాను నిరసనను ఆపివేయమని తెలిపారు. దీంతో వారు సరైన అంటూ వెళ్లారు.

# గిట్టుబాటు ధరలు లభించక నష్టపోతున్న రైతన్నలు : సీపీఐ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం రైతులు పండించే ఉత్పత్తులకు తగిన గిట్టుబాటు ధర కల్పించనందున వారు తీవ్రంగా నష్టపోతున్నారని సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి యామాల మధు పేర్కొన్నారు. రైతులకు గిట్టుబాటుధరలు లభించనందుకు నిరసనగా సోమవారం ఆత్మకూరులో ఆర్డీవో కార్యాలయం ఎదుట నియోజకవర్గ సిపిఐ సమితి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డీవో భూమిరెడ్డి పావనికి మధు ఆధ్వర్యంలో ఒక వినతిపత్రం కూడా అందజేశారు. ఈసందర్భంగా మధు ప్రసంగిస్తూ నెల్లూరు జిల్లాలో ఆగష్టు15నుండి ఎడగారు పంట దిగుబడులు మార్కెట్‌లోకి వస్తాయన్నారు. అందులో ప్రధానంగా కెఎన్ఎం1638, ఎంటియు1010, కెఎన్ఎం 733 రకాలను సాగుచేస్తుంటారన్నారు. దళారులు, మిల్లర్లవారు పుట్టి 16వేల రూపాయలకు కొంటున్నారన్నారు. తమిళనాడు, కర్నాటక, తెలంగాణా రాష్ట్రాల నుండి వ్యాపారులు ఇక్కడకు వస్తున్నా తెలియడం లేదన్నారు. వారు నేరుగా రైతులవద్దకు రాకుండా దళారులు, ఏజెంట్లను రైతులవద్దకు పంపి తేమ పేరుతో ధాన్యాన్ని అదనంగా తీసుకుంటుంటారని మధు పేర్కొన్నారు. ఇతర రాష్ట్రాల్లో మన ధాన్యానికి బాగా డిమాండ్ ఉందన్నారు. ఇక్కడ మాత్రం గిట్టుబాటు ధర లభించడం లేదన్నారు. ప్రభుత్వం ప్రకటించిన పుట్టి19760 రూపాయల కన్నా తక్కువగా కొనుగోలు చేస్తే దాన్ని నేరంగా పరిగణించి కేసులు నమోదు చేయాల్సి ఉందన్నారు. కానీ అలా జరగనందున రైతులు గిట్టుబాటుధర లభించక నష్టపోతున్నారని మధు పేర్కొన్నారు. రైతులే దేశానికి వెన్నెముక అని చెబుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి సంక్షేమానికి మాత్రం శ్రద్ధ చూపడంలేదన్నారు. రైతులు పండించిన పంటలకు తగిన గిట్టుబాటు ధర లభించేలా మండలకేంద్రాల్లోనే ధాన్యంకొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, తక్కువధరలకు కొనుగోలు చేసే వ్యాపారులపై తగు చర్యలు తీసుకోవాలని మధు డిమాండ్ చేశారు. అలాంటి చర్యలు లేకుంటే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగుతామని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యురాలు ఇంద్ల అంకమ్మ, పట్టణ నాయకుడు ఎన్.కొండయ్య,రైతులు పాల్గొన్నారు.

# గురప్ప స్వామికి ప్రత్యేక పూజలు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరులోని నడుమూరు నందు వేంచేసియున్న శ్రీ గురప్పస్వామి అంకాలమ్మ నాగవరపమ్మ దేవతలకు సోమవారం పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గురువారెడ్డి ఆధ్వర్యంలో ఉదయాన్నే స్వామివారికి అభిషేకాలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపించారు భక్తులు ఉదయాన్నే ఆలయానికి చేరి స్వామివారిని దర్శించుకుని సహా కర్పూరం చెల్లించి మొక్కులు తీర్చుకున్నారు తీర్థప్రసాదములు స్వీకరించారు.

## ప్రమాద బాధితుని కాపాడిన రెడ్‌క్రాస్ సభ్యులు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ఎల్ఐసి ఏజెంట్గా పనిచేయుచున్న శ్రీనివాసులు జలదగ్గర నుండి కావలి వస్తు ఆదివారం రాత్రి జమ్మలపాలెం దాటిన తర్వాత స్కూటర్ అదుపుతప్పి ప్రమాదం జరిగినది. అతనికి పాదం చీల మండలం వద్ద ఎముకలు విరగడంతో పాటు తలకు కూడా బలమైన గాయం తగిలినది విధులు నిర్వహిస్తున్న డాక్టర్ సద్దాం ప్రాథమిక చికిత్స చేసి బాధితునికి ఎమ్మారై స్కాన్ చేయవలసింది ఉందని తెలిపారు. ప్రభుత్వం లేదా నెల్లూరు నారాయణ వైద్యశాలకు పంపించాలని సలహా ఇవ్వడం జరిగింది. నెల్లూరు వైఎస్ఆర్ కి పంపే అంబులెన్స్, ఇతర ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సద్దాం సభ్యులను బాధితులను సకాలంలో ఆసుపత్రికి చేర్చి పెద్ద ప్రమాదం ఇచ్చినందుకు వారికి అభినందనలు తెలిపారు .ఏదైనా ప్రమాదం జరిగిన సకాలంలో ఆసుపత్రికి చేర్చాలని అలా తీసుకువచ్చిన వారికి గుడ్ సమరీటన్ అవార్డ్ వస్తుందని వారు తెలిపారు. ప్రభుత్వం రోడ్డు ప్రమాదం బాధితునికి 1,50,000 ఉచిత వైద్యం అందిస్తుందని తెలిపారు. అక్కడ ఈ చేరుకున్న ప్రమాద బాధిత కుటుంబ సభ్యులు రెడ్ క్రాస్ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

## రైతులకు అవగాహన కార్యక్రమం



**చేజర్ల, మేజర్‌న్యూస్ :** చేజర్ల మండలం చేజర్ల గ్రామంలో అధిక యూరియా వాడకం వలన కలుగు పరిణామాలపై అవగాహన సదస్సు కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి బి. జ్యోత్స్న గారు మాట్లాడుతూ.. అధికంగా యూరియా వినియోగం వలన నేలలో ఆమ్ల తత్వం పెరిగి పోషకాలు అందుబాటులో లేకుండా ఉంటాయి. నీటి, నేల కాలుష్యం అధికమవుతుంది. పైరు ఎపుగా పెరిగి చీడపీడలు ఎక్కువగా ఆశిస్తాయని తద్వారా పురుగుమందులు తెగులు మందులు అధికంగా వాడవలసి వస్తుందని తెలియజేశారు. కనుక సేంద్రీయ ఎరువుల వాడి యూరియా వినియోగం తగ్గించాలని సూచించడం జరిగింది. సేంద్రియ పద్ధతిలో సాగు చేయడం చేసినట్లయితే నేల గుల్ల భారీ పోషకాలు అందుబాటులో ఉంటాయని అదేవిధంగా పీఎండీఎస్ కిట్టు వినియోగిస్తే 365 రోజులు నేలను పచ్చగా ఉంచుటకు వీలుగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో, సుజాత, జబీన్ సుబ్బయ్య, చెంచయ్య, మేఘన, పొదుపు సంఘ మహిళా, రైతులు పాల్గొన్నారు

# పీహెచ్‌పీ అధ్యక్షుడు శాఖవరపు వేణుగోపాల్‌కు సన్మానం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నేత్రదాన పక్షోత్సవాల్లో విశేష ప్రతిభ కనపరిచి, ప్రజలను, విద్యార్థులను చైతన్యవంతం చేసిన కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (పిఎంపి అసోసియేషన్ ఆఫ్ ఇండియా) నేతలను అధికారులు సత్కరించి, మెమెంటో అందించారు. సోమవారం, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన నేత్రదాన పక్షోత్సవాలు ముగింపు కార్యక్రమంలో డీఎం హెచ్‌ఓ డాక్టర్ వి.సుజాత, ఏడీఎం హెచ్‌ఓ డాక్టర్ షేక్ ఖాదర్ వలీ, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ డా.ఎం.శార్వాణి చేతుల మీదుగా పిహెచ్‌పి జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాలుకు శాలువ కప్పి, మెమెంటో అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. నేత్రదాన పక్షోత్సవాలలో పీహెచ్‌పీల కృషి మరువలేనిది అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టి ప్రజల్లో, విద్యార్థుల్లో నేత్రదానంపై అవగాహన కల్పించారని అన్నారు. మెమెంటో అందుకున్న శాఖవరపు వేణుగోపాల్ మాట్లాడుతూ.. మనిషి మరణానంతరం (కార్నియా) నేత్రదానంను విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉన్నట్లయితే నేత్రదాన కార్యక్రమం విజయవంతమవుతుందని, చూపుని కోల్పోయిన అంధులకు సరైన సమయంలో నేత్రాలను అమర్చి వారి కళ్ళల్లో వెలుగును నింపిన వారమవుతారని, మా అసోసియేషన్ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో, డివిజన్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినామని, దానికి గుర్తుగా ఈరోజు శాలువా మెమెంటోతో సన్మానించడం జరిగినదని, నేత్రదానంపై మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యపరచుటలో భాగస్వామ్యం అవుతావని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పీహెచ్‌పీ ప్రధాన కార్యదర్శి గోరంట్ల శేషయ్య, కోశాధికారి దేవరకొండ శ్రీనివాసులు, నాయకులు నరసాపురం ప్రసాద్, ఉప్పలపాటి రామదాసు తదితరులు పాల్గొన్నారు.

# దగదర్తి చెరువులో జరుగుతున్న అవినీతి అక్రమాలను నిరోధించండి



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గం దగదర్తి మండలంలో గ్రామ చెరువు పరిధిలో గత కొంతకాలం నుండి యదేచ్ఛగా అక్రమంగా నల్లతుమ్మ చెట్లను రవాణా చేస్తూ చెరువు కట్టను ధ్వంసం చేసిన విషయంపై సోమవారం దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మాలేపాటి రవీంద్రనాయుడు, నీటి సంఘం అధ్యక్షులు మాలేపాటి సుధాకర్ నాయుడు మండల టిడిపి యువ నాయకులు భానుచందర్, టిడిపి శ్రేణులతో కలిసి అధికారులను కలవడం జరిగింది. అక్రమ రవాణా కోసం చెరువు కట్టను రెండు చోట్ల జెసిబి సహాయంతో ట్రాక్టర్లు లోనికి వెళ్లే విధంగా ధ్వంసం చేయడంతో సమీపంలో గల పాత హరిజనవాడ, పాతూరు ప్రాంతాలు వరదల్లో కొట్టుకుపోయే ప్రమాదం ఉందని తెలియజేశారు. కొంతమంది స్వలాభం కోసం చెరువు కట్టను నాశనం చేయడం, చెరువులో ఉన్న నల్లతుమ్మ చెట్ల కట్టెలను అమ్ముకోవడం పై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దగదర్తి - రాచర్లపాడు కెనాల్, దగదర్తి ట్యాంక్ నీటి సంఘం అధ్యక్షులు మాలేపాటి సుధాకర్ నాయుడు మండల తహసిల్దార్‌కి, పోలీసులకు వినతిపత్రాన్ని అందించారు. అనంతరం మండల పరిషత్ అభివృద్ధి అధికారిని కలిసి వారికి సమస్యను క్షుణ్ణంగా వివరించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ చెరువు కట్టను నాశనం కాకుండా చూడాలని, అలాగే అక్రమంగా రవాణా చేస్తున్న వాటిపై తగు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ నాయకులతోపాటు టిడిపి శ్రేణులు కంచర్ల కృష్ణ, వట్టిగుంట గోపాల్, వర్తినేని కృష్ణ, పేపర్ల సూరిబాబు, వడ్డే రమేష్, మారెళ్ళపాడు కృష్ణ, చెన్నూరు రమణమ్మ, మన్నూరు రమణయ్య, అంకబాబు, కొత్త వెంకట్రావు, ప్రభాకర్, ఎం.చందు, కొత్త హజరతయ్య, ఎం.వెంకటేశ్వర్లు, తిరుపతి, పెంచలయ్య, భాస్కర్ తదితరులు ఉన్నారు.

# వైకుంటపురం ఫ్లై ఓవర్‌ను వెంటనే పూర్తి చేయాలని వినతి

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో పెద్ద పావని రోడ్డులో నుండి మానస హాలు మీదగా ట్రంక్ రోడ్లో కలిసే ఫ్లై ఓవర్ బ్రిడ్జి వెంటనే పూర్తి చేయాలని ఆర్ అండ్ బి ఈఈ కార్యాలయ సూపర్డెంట్‌కు సోమవారం ప్రజాస్వామ్యత హక్కుల పరిరక్షణ వేదిక సభ్యులు వినతి పత్రాన్ని అందించారు. అనంతరం సభ్యులు మాట్లాడుతూ.. అసంపూర్తిగా కొన్ని సంవత్సరాల నుండి పెద్ద పావని ఫ్లైఓవర్ బ్రిడ్జిని ఇప్పటికైనా ప్రజల ఇబ్బందులను గమనించి రాజకీయ నాయకులు పూర్తి చేయాలని వారు తెలిపారు. సుమారు 100 గ్రామాల ప్రజలకు ఈ బ్రిడ్జి లేకపోవడంతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని రాత్రిపూట ప్రయాణించే ప్రయాణికులకు, ద్విచక్ర వాహన దారులకు, కారులకు, బస్సులకు ఈ మార్గం చాలా క్లిష్టంగా తయారవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావలి పట్టణం విస్తరిస్తున్నది. కావలి పట్టణ నియోజకవర్గ చుట్టుపక్కల గ్రామాల్లో వలసలు పెరిగిపోతూ మరింత ఇరుకు ప్రాంతంగా తయారవుతుంది. మరోవైపు అందుకు తగినట్లుగా ప్రజల రాకపోకల కు ప్రయాణాలకు తగినంత రహదారులు బ్రిడ్జిలు లేకపోవడం వలన ఇబ్బందులకు ట్రాఫిక్ సమస్యలతో నిత్యము ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ఉదయగిరి బ్రిడ్జి నిత్యము మరమత్తులకు గురవడం ఫలితంగా ప్రజల ప్రయాణాలకు ఇబ్బంది కలగడం మనం చూస్తూనే ఉన్నామని, పట్టడానికి మరో ఫ్లైఓవర్ బ్రిడ్జి అవసరమని



తెలిపారు. ఉదయగిరి బ్రిడ్జిపై భారీ వాహనాలు తిరుగుతున్నాయి ప్రజలు రాకపోకలు కూడా పెరుగుతున్నాయి, దాని యొక్క జీవితకాలం తగ్గిపోతుంది. భవిష్యత్తులో దీనిపై రాకపోకలు ప్రమాదకరంగా మారే పరిస్థితి ఉందని, భవిష్యత్తులో ఇబ్బందులు లేనటువంటి శాశ్వత పరిష్కారమైన పెద్ద పావని ఫ్లైఓవర్ బ్రిడ్జి కోసం చేస్తున్న ఉద్యమంలో తమకు మద్దతు ఇవ్వాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ వేది కన్వీనర్వది భాస్కర్, దామాంకయ్య, పసుపులేటి పెంచలయ్య, సిపిఐ ఎంఎల్ నాయకులు లక్ష్మీరెడ్డి, సిఐటియు నాయకులు కృష్ణ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులు తనిఖీ : కమిషనర్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ స్థానిక ములుమూడి బస్టాండ్ కూడలి ఆజాద్ సెంటర్ సమీపంలో నూతనంగా జరిగిన రోడ్డు నిర్మాణ పనులను సోమవారం తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్ విభాగాల అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రామకృష్ణ, ప్రజా ప్రతినిధులు సుబ్బారావు, ఇంజనీరింగ్ అధికారులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన అసిస్టెంట్ ఎగ్జామినర్ భారతి



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ అసిస్టెంట్ ఎగ్జామినర్‌గా చెరుకూరి భారతి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఆమె బాపట్ల జిల్లా ఆడిటర్‌గా పనిచేస్తూ బదిలీల్లో భాగంగా నెల్లూరు నగర పాలకసంస్థ అసిస్టెంట్ ఎగ్జామినర్‌గా వచ్చారు. నెల్లూరు నగర పాలక సంస్థలో గత కొంత కాలం నుంచి అసిస్టెంట్ ఎగ్జామినర్ పోస్టు భర్తీకి నోచుకోక ఇన్చార్జి అధికారులతోనే కాలం గడిపారు. అయితే బదిలీల్లో భాగంగా బాపట్ల జిల్లా ఆడిటర్‌గా ఉన్న భారతిని నెల్లూరు నగరపాలక సంస్థ అసిస్టెంట్ ఎగ్జామినార్‌గా నియమించారు. దీంతో ఆమె అసిస్టెంట్ ఎగ్జామినర్‌గా జాయినింగ్ రిపోర్ట్‌ను నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్‌కు అందజేశారు. అసిస్టెంట్ ఎగ్జామినర్‌గా బాధ్యతలు చేపట్టి భారతికి, ఇన్‌చార్జ్ ఎగ్జామినర్ సింహాద్రి, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

## రైతన్నకు బాసటగా నేడు వైసీపీ అన్నదాత పోరు



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** వైయస్ఆర్ సీపీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వయ కర్త ఆనం విజయకుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గ కార్యాలయం నందు రూరల్ మండలం నాయకులతో కలిసి సెప్టెంబర్ 9వ తేదీన జరిగే ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై రైతన్నకు బాసటగా వైసీపీ అన్నదాత పోరు పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు, నెల్లూరు జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, నెల్లూరు రూరల్ నియోజకవర్గ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నెల్లూరు రూరల్ మండలం నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేషన్ షాప్ డీలర్‌పై కేసు నమోదు



**కావలి, మేజన్‌న్యూస్ :** కావలి పట్టణంలో ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సౌక దుకాణాలలో అక్రమాలపై సివిల్ సప్లై డీటీ విజయలక్ష్మి కొరడా రులిపించారు. వివరాల్లోకెళ్తే కావలి కలుగోలమ్మపేటలోని షాప్ నెంబర్ 15లో అక్రమాలు జరుగుతున్నాయని విషయం తెలుసుకున్న డిటి విజయలక్ష్మి తనిఖీలు నిర్వహించగా లెక్కల ప్రకారం ఉండాల్సిన దానికంటే 545 కేజీల బియ్యం తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. దీంతో డీలర్‌ను ప్రశ్నించగా నీళ్లు నమలడం జరిగింది. దీంతో డీలర్‌పై 6ఏ కింద కేసు నమోదు చేసి, అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తే కఠిన చర్యలు ఉంటాయని అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ కూడా ఉన్నారు.

# అధిక యూరియా వినియోగంపై అవగాహన సదస్సు



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** యూరియా అధిక వినియోగం పట్ల రైతులకు అవగాహన సదస్సు జరిగింది. సోమవారం పొట్టెంపాడు గ్రామంలో ఈ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నందు ఈ అంశం పైన రైతులకు అధిక మొతాదులో యూరియా వినియోగం పై వివరించారు. అగ్రికల్చర్ ఆఫీసర్ జోత్స్న రాణి మాట్లాడారు. అధిక యూరియా వాడకం వలన కలిగే దుష్ప్రభావాలను గురించి రైతులకు క్షేత్రస్థాయిలో వివరించారు. పంటలపై నేల ఆరోగ్యం దెబ్బతినడమే కాకుండా భూగర్భ జలాల్లో నైట్రేట్లు పెరిగి శిశువులు, చిన్న పిల్లలకు ఆరోగ్య సమస్యలు వస్తాయన్నారు. పర్యావరణ కాలుష్యం జరుగుతుందని తద్వారా మానవాళికే కాకుండా జీవారసులకు నష్టం వాటిల్లుతుందని అగ్రికల్చర్ ఆఫీసర్ పేర్కొన్నారు. రైతులు తగిన మోతాదు మేరకే యూరియా ఎరువులను ఉపయోగించాలని ఆమె రైతులకు సూచించారు. ఇందుకూరుపేట సబ్ డివిజన్ ప్రకృతి వ్యవసాయ కో ఆర్డినేటర్ మాట్లాడారు. సేంద్రియ వ్యవసాయ పద్ధతులు, సేంద్రియ వ్యవసాయం వలన ఉపయోగాలు గురించి అవగాహన కల్పించారు. నివాస గృహాల్లో పెరట్లో కూరగాయలు, ఆకు కూరలను క్రిమి సంహారకాలు వాడకుండా సేంద్రియ పద్దతిలో పండించాలన్నారు. ఇలా చేయడం మూలంగా రోగాల బారిన పడకుండా ఉండడమేరుచికరమైన, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవచ్చునని తెలియజేశారు. సేంద్రియ ఎరువులైన పశువుల ఎరువు, పచ్చిరొట్ట ఎరువులను భూమిలో కలియదున్ని భూసారాన్ని పెంపొందించాలన్నారు. తదుపరి ఆసక్తి గల రైతులకు నవధాన్యాలు సంచులను పంపిణి చేయడం జరిగింది. వ్యవసాయ విస్తరణాధికారి దేవరాజ్, వ్యవసాయ సహాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభను విజయవంతం చేయండి

## టీడీపీ శ్రేణులకు మంత్రి నారాయణ పిలుపు



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** సెప్టెంబర్ 10న అనంతపురంలో తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పిలుపునిచ్చారు. సోమవారం అనంతపురంలోని కడప ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు ఛాంబర్ లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో నారాయణ పాల్గొని పలు సూచనలు చేశారు. మంత్రి నారాయణ తోపాటు రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి, జిల్లా కలెక్టర్ వినోద్, నారాయణ విద్యాసంస్థల జిఎం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. సభ ఏర్పాట్లకు సంబంధించిన విధివిధానాలపై సమావేశం పలు సూచనలు చేశారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చే అవకాశం ఉందని ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున సభకు రానున్న నేపథ్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో టీడీపీ ముఖ్య నేతలు అధికారులు పాల్గొన్నారు.

# పంటలసాగుపట్ల రైతులు అవగాహన కలిగిఉండాలి





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రైతులు పంటసాగు, యాజమాన్య విధానాలపట్ల అవగాహన కలిగి ఉండాలని ఆత్మకూరు మండల వ్యవసాయాధికారి కె.కిషోర్‌బాబు పేర్కొన్నారు. సోమవారం ఆత్మకూరు మండలం బండారుపల్లిలో అవగాహనా కార్యక్రమాన్ని కిషోర్‌బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. రైతులకు అవగాహన కల్పించేలా బ్యానర్లు, ప్లకార్డులుతో గ్రామంలో అధికారులు, సిబ్బంది, రైతులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామంలోని కమ్యునిటిహాల్‌లో అవగాహనా సదస్సును నిర్వహించారు. అధికమోతాదులో యూరియా వినియోగం వలన కలిగెడి ఇబ్బందులు, ప్రకృతివ్యవసాయం వలన కలిగెడి ప్రయోజనాలు, సిసిఆర్‌సి కార్డులు గురించి కిషోర్‌బాబు వివరించి రైతులకు అవగాహన కల్పించారు. పంటలసాగులో విచక్షణారహితంగా ఎరువులను వినియోగించరాదని, ప్రధానంగా యూరియాను అధికంగా వాడడంవలన అనేక అనర్ధాలుంటాయని ఆయన వివరించారు. నేల, నీరు, గాలి కాలుష్యం నుండి పంటలను కాపాడుకునే విధానాలను గురించి కూడా కిషోర్‌బాబు అవగాహన కల్పించారు. రైతులు తప్పకుండా భూసారపరిక్షలకనుగుణంగా యూరియా వాడుకోవాలని, దాంతో ఖర్చులు తగ్గుతాయని, దిగుబడులు పెరుగుతాయని వ్యవసాయాధికారి వివరించారు. ప్రకృతివ్యవసాయం అత్యంత ప్రయోజనకరమని, తద్వారా ఆరోగ్యకరమైన ఉత్పత్తులు లబిస్తాయని, వ్యయం గణనీయంగా తగ్గుతుందని, దిగుబడులు లాభదాయకంగా ఉంటాయని కిషోర్‌బాబు వివరించారు. ప్రకృతి వ్యవసాయం ఆవశ్యకత, పిఎండిఎస్ కిట్‌ల గురించి ఏపిసిఎన్‌ఎఫ్(ప్రకృతివ్యవసాయం) మాస్టర్‌ట్రైనర్ వెంకటలక్ష్మి రైతులకు వివరించారు. ఈసందర్భంగా రైతులకు పిఎండిఎస్ కిట్‌లను రైతులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో విఏఏ షేక్ బీబీఆయేషా, విఆర్వో లక్ష్మణ్, ఏపిసిఎన్‌ఎఫ్ సిబ్బంది, బండారుపల్లి సర్పంచ్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# హౌసింగ్ కాంట్రాక్టర్లపై విచారణ జరిపించాలి

● బీజేపీ నేత మిడతల రమేష్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లాలో ఏడాదిగా హౌసింగ్ నిర్మాణాలన్నీ ఆగిపోయి ఉన్నాయి.. హౌసింగ్ కార్పొరేషన్ అధికారుల అండతో పాతవారే నూతన కాంట్రాక్టర్ అవతారం ఎత్తారు. పునాదులు నిర్మించకుండా.. బేస్మెంట్లు వేయకుండా ఎవరో కాంట్రాక్టర్ నిర్మాణాలు చేసిన పనులను నూతన వ్యక్తులు నిర్మాణాలు చేస్తున్నట్లుగా బినామీ పేర్లు కుంభకోణానికి తెర లేపారు. కాంట్రాక్టర్ల పేరుమీద ప్రత్యేక ఐడి కేటాయించిన హౌసింగ్ అధికారులకు పేర్లు మార్చే అధికారం లేదు. ఒక కాంట్రాక్టర్ చేపట్టిన నిర్మాణాలను మరొక కాంట్రాక్టర్ పేరుతో నిర్మాణాలకు బిల్లులు ఇచ్చేస్తున్నారు. బినామీ పేర్లతో నిర్మాణాలు హౌసింగ్ అధికారులు అన్నదండలతో మూడు నెలల నుండి జరుగుతున్నాయి. హౌసింగ్ అధికారులు అవినీతిపరులను కాపాడేందుకు స్టీలు సిమెంటు మెటీరియల్‌ను స్టోర్ నుండి తీసుకోకపోయిన లక్షల రూపాయలు బాకీ ఉన్నట్లు ఆన్‌లైన్‌లో చూపిస్తున్నారు. నాసిరకం నిర్మాణాలను ప్రశ్నిస్తే హౌసింగ్ శాఖ మాకు సంబంధం లేదు. లబ్ధిదారుడు కాంట్రాక్టర్ (ఎంఓయు-మెమరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్) ఒప్పందం ప్రకారం నిర్మాణాలు జరుగుతున్నాయని బదులిస్తున్నారు. లబ్ధిదారుల అనుమతి లేకుండా ఎంఓయులకు విరుద్ధంగా కాంట్రాక్టర్ను ఎలా మార్చారో? ప్రజలకు వివరణ ఇవ్వాలి. లబ్ధిదారులు కు ఒప్పంద పత్రం తెలియదు.. కాంట్రాక్టర్ తెలియదు.. మేము సంతకాలు చేయలేదని వందల సంఖ్యలో చెబుతున్నారు. ఎంఓయులపై కాంట్రాక్టర్ల పేర్లు మార్పుపై సీనియర్ ఐఏఎస్ చేత విచారణ జరిపించాలని మిడతల రమేష్ డిమాండ్ చేశారు.

# మహిళల చట్టాలపై ప్రత్యేక అవగాహన



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ సాధికారిత అధికారిణి హెన్న సుజన్ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా డీకేడబ్ల్యు కాలేజీ నందు సంకల్ప 10రోజుల ప్రత్యేక అవగాహన సదస్సు-మహిళలు చట్టాలు అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా గృహ హింస చట్టం, వరకట్న నిషేదా చట్టం, మానవ అక్రమ రవాన, పని ప్రదేశంలో లైంగిక వేధింపుల చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టాలపై అవగాహన కల్పించడం జరిగింది. షీ బాక్స్, హెల్ప్ లైన్ నెంబర్‌ల గురించి వివరించాడం జరిగింది. ఇందులో పాల్గొన్న వారు మిషన్ శక్తి నోడల్ ఆఫీసర్ వి.బి అనురాధ, సఖి వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ ఎస్కే షహనాజ్, ఏఎస్ఐ టి.విజయ కుమారి, సఖి పారా లీగల్ ఎన్.ప్రశాంతి, డివి యాక్ట్ లీగల్ అడ్వొకటే యన్. ప్రియదర్శిని , డీసీపీ యూనిట్ నుండి ఎల్‌సిపిఓ మంజుల, డీకే డబ్ల్యు ప్రిన్సిపల్ డాక్టర్ డి.గిరి, ఏవి రమణారావు, ఐక్యూ ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.విద్యావతి, డాక్టర్ నానీత్, కాలేజీ యాజమాన్యం, డిగ్రీ 2, 3వ సంవత్సరం చదువుతున్న విద్యార్ధులు పాల్గొన్నారు.

# నేడు మారథాన్ రన్

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** హెచ్ఐవి ఎయిడ్స్ పై అవగాహనా కార్యక్రమాలలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం ,వైద్య ఆరోగ్య శాఖ, స్పోర్ట్ అథారిటీ, రెడ్ రిబ్బన్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 6 గంటలకు 5 కిలోమీటర్ల పరుగు పందెం (మారథాన్) నిర్వహించనున్నట్లు జిల్లా ఎయిడ్స్ నివారణ అధికారి ఖాదరవల్లి తెలిపారు. 17 నుండి 25 సంవత్సరాల వయస్సుకలిగిన విద్యార్థులకు మగ, ఆడ, ట్రాన్స్‌జెండెర్ విభాగాలలో విడి విడిగా 5 కిలోమీటర్ల పరుగు పందెం (మారథాన్) మంగళవారం ఉదయం 6 గంటలకు నెల్లూరు లోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం వద్ద నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పరుగు పందెంలో విజేతలైన విద్యార్థులకు అన్ని విభాగాలలో మొదటి బహుమతి 10వేల రూపాయలు రెండవ బహుమతి 7వేల రూపాయలు కాష్ ప్రైజ్ ఇవ్వబడును. విజేతల ఎంపిక జిల్లా స్పోర్ట్స్ అథారిటీ వారిచే నిర్ణయించ బడుతుంది ఎంపికైన విద్యార్థులు రాష్ట్ర స్థాయి మారథాన్ పోటీకి అర్హులవుతారని ఆయన చెప్పారు.

# వైసీపీ అన్నదాతపోరు కార్యక్రమం నేడే





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** వైసిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలమేరకు ఈనెల 9వతేదీ మంగళవారం ఆత్మకూరులో అన్నదాతపోరు కార్యక్రమం నిర్వహిస్తామని ఆత్మకూరుకు చెందిన వైసిపి నాయకులు పేర్కొన్నారు. వారు సోమవారం స్థానిక మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రసంగించారు. ఈసందర్భంగా అన్నదాతపోరు పోస్టర్లను విడుదల చేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులు యూరియా కొరత, గిట్టుబాటుధర లభించకపోవడం తదితర సమస్యల దృష్ట్యా స్థానిక మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు అవసరంమేరకు యూరియా, ఇతర ఎరువులను వెంటనే పంపిణీ చేయాలని కోరుతూ అన్నదాతపోరు కార్యక్రమం నిర్వహించనున్నామన్నారు. ఎరువులను ప్రక్క దారిపట్టించేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం 10గంటలకు ఆత్మకూరు పట్టణంలోని బస్టాండు వద్ద డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహంవద్దనుండి ఎల్ఆర్‌పల్లిలోని ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిస్తామన్నారు. అనంతరం ఆర్డీవోకు ఒక వినతిపత్రం అందజేస్తామని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమానికి వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు తదితరులంతా అధికంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, పట్టణ వైసిపి అధ్యక్షుడు నాగులపాటి ప్రతాప్‌రెడ్డి, వైసిపి మున్సిపల్ విభాగం రాష్ట్ర ప్రధానకార్యదర్శి అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, మర్రిపాడు మండల వైసిపి అధ్యక్షుడు చెన్ను వెంకటేశ్వర్లురెడ్డి, వైసిపి ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి కొండా వెంకటేశ్వర్లు, జిల్లా వైసిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి పులిమి రమేష్‌రెడ్డి, నియోజకవర్గవైసిపి పంచాయతీరాజ్ విభాగం కన్వీనర్ బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డి, మున్సిపల్ విభాగం కన్వీనర్ చెరుకూరు కామాక్షయ్య నాయుడు, నాయకులు ముజీబుల్లా, సురేంద్రరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, నారాయణరెడ్డి, తోడేటి మణి, కొండా చినవెంకటేశ్వర్లు, జమ్రు, సుబ్రహ్మణ్యంరెడ్డి, విష్ణు, గోవర్ధన్, వెంకటేశ్వర్లు, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రాధాన్యతాక్రమంలో ప్రజాసమస్యల పరిష్కారం : ఆర్డీఓ

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రజాసమస్యల పరిష్కారవేదికలో ప్రజలనుండి అందే అర్జీల్లోని సమస్యలను ప్రాధాన్యతాక్రమంలో పరిష్కరిస్తామని ఆత్మకూరు ఆర్డీవో భూమిరెడ్డి పావని పేర్కొన్నారు. సోమవారం ఆమె తన కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ మండలాల్లోని గ్రామాలనుండి వచ్చిన ప్రజలనుండి అర్జీలు స్వీకరించి ఆయా సమస్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆర్డీవో పావని మాట్లాడుతూ సోమవారం ప్రత్యేక కార్యక్రమంలో ఇచ్చే అర్జీలను ప్రత్యేకంగా నమోదు చేసుకుంటామని, చట్టబద్ధత ఉంటుందని, ఆయా సమస్యలను రికార్డుల ఆధారంగా, అనుభవం, విచారణల ఆధారంగా పరిశీలించి సంబంధిత తహశీల్దార్ల ద్వారా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలకనుగుణంగా సమస్యల తీవ్రతను పరిశీలించి రికార్డుల్లో వివరాలను గుర్తించి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని ఆమె




తెలిపారు. కొన్ని సమస్యలు రికార్డుల్లో సరైన నమోదులుంటే వెంటనే పరిష్కరిస్తామని కూడా పావని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గురుతరబాధ్యతలు గుర్తెరిగే గురువులకు ఆదరణ, సంతృప్తి





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** గురుతరబాధ్యతలు గుర్తెరిగే గురువులకు సమాజంలో ఆదరణ లబిస్తుందని, సంతృప్తి పొందగలరని ఆత్మకూరు మండలం మహిమలూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్, జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘ అధ్యక్షుడు, రాష్ట్ర ప్రధానోపాధ్యాయులసంఘ ఆర్గనైజింగ్ కార్యదర్శి, ప్యాప్టో జిల్లా కోచైర్మెన్ సోమవరపు భాస్కరరెడ్డి పేర్కొన్నారు. మహిమలూరు హైస్కూల్లో సోమవారం ప్రధానోపాధ్యాయుడు భాస్కరరెడ్డి ఆధ్వర్యంలో గురుపూజోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు సోమవరపు భాస్కరరెడ్డిని శాలువాలు, పుష్పగుచ్ఛాలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు డి.నరశింగరావు, టి.రవినాయుడు, బి.బాలకోటేశ్వరరావు, బి.శివకుమార్, అనిల్‌కుమార్, షేక్ అఫ్రోజ్, షేక్ షఫీ, సి.హెచ్.శ్యామల, టి.అరుణశ్రీ, కె.శైలజ, అల్లం మాధవిలను హెడ్మాస్టర్ భాస్కర్‌రెడ్డి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి పరస్పరం ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈసందర్భంగా భాస్కరరెడ్డి ప్రసంగిస్తూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత ప్రాధాన్యత కలిగినదని, కీలకమైనదని, ఎందరెందరినో భావిభారతపౌరులుగా తీర్చిదిద్దే వృత్తి అన్నారు. గురువులు గురుతరబాధ్యత గుర్తెరిగి వ్యవహరిస్తే సమాజంలో అత్యంత ఆదరణ లభిస్తుందని, దాంతోపాటు ఆత్మసంతృప్తి కలుగుతుందన్నారు. ఉపాధ్యాయులమైన మనమందరం అత్యంత అంకితభావంతో, చిత్తశుద్ధితో విధులు నిర్వహిస్తే మన ద్వారా బోధనపొందే విద్యార్థులు ఉజ్వలభవిష్యత్తు పొందగలరని, వారి తల్లిదండ్రుల ఆనందానికి అవధులుండబోవని సోమవరపు పేర్కొన్నారు. ఈనెల5వతేదీ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని నేడు మనం గురుపూజోత్సవం నిర్వహించుకుంటున్నామన్నారు. సమాజంలో మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్య దేవోభవ అనే పరిస్థితి గమనిస్తే గురువులకు ఎంతటి స్థానం ఉందో అర్థమవుతుందని భాస్కరరెడ్డి పేర్కొన్నారు. ఉపాధ్యాయులపై ఎంతో నమ్మకంతో బిడ్డలను మనవద్దకు పంపుతుంటారని, అలాంటి విద్యార్థులకు మనం శ్రద్ధాసక్తులతో బోధన గావించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉత్తమ విద్య, అత్యుత్తమ క్రమశిక్షణను విద్యార్థులకు అలవరచాలని సోమవరపు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యాకమిటీ సభ్యులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికి చర్యలు : తహసిల్దార్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ప్రజాసమస్యల పరిష్కారవేదిక సందర్భంగా ప్రజలనుండి అందే అర్జీలను సాధ్యమైనంత త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఆత్మకూరు తహశిల్దారు పి.పద్మజాకుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె తమ కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజా సమస్యలను ప్రతిరోజూ స్వీకరిస్తుంటామని, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, సోమవారం ఇచ్చే అర్జీలను ప్రత్యేకంగా నమోదు చేసుకొని ప్రాధాన్యతాక్రమంలో చర్యలు తీసుకుంటామని పద్మజా కుమారి పేర్కొన్నారు. ప్రజలనుండి అందే అర్జీల్లోని సమస్యలను రికార్డుల ఆధారంగా నిశితంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తహశిల్దారు పేర్కొన్నారు. రెవిన్యూ సమస్యలను రికార్డుల ఆధారంగా పరిష్కరిస్తామని, రేషన్‌కార్డులు, పెన్షన్లు తదితరాలను ప్రభుత్వ నిర్ణయానుసారంగా చర్యలు తీసుకుంటామని పద్మజాకుమారి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆమె ప్రజలనుండి అర్జీలు స్వీకరించి వాటిని గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యాలయ సిబ్బంది, వివిధ శాఖల ప్రతినిధులు, విఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్‌పి ఆధ్వర్యంలో రాజకీయశిక్షణా తరగతులు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో సోమవారం బహుజనసమాజ్ పార్టీ రాజకీయశిక్షణా తరగతులను నిర్వహించగా క్యాంప్ నిర్వాహకులుగా బిఎస్‌పి రాష్ట్ర చీఫ్‌కోఆర్డినేటర్ ఎల్.వందన్‌కుమార్ వ్యవహరించారు. పార్టీ బలోపేతం, పార్టీ పటిష్టత, పార్టీ కార్యకలాపాల నిర్వహణ గురించి నాయకులు శిక్షణనిచ్చారు. పార్టీ అధిష్టానపిలుపు మేరకు ప్రజాసమస్యల కార్యక్రమాలు, పార్టీ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించాలని వారు సూచించారు. బహుజనసమాజ్ పార్టీ పేదలవర్గమని, బడుగు, బలహీననిమ్న వర్గాల సంక్షేమం, అభివృద్ధి, సమస్యల పరిష్కారం, హక్కుల పరిరక్షణ లక్ష్యంగా ఉంటుందన్నారు. ఆమేరకు కార్యకర్తలు పార్టీ సిద్ధాంతాలకనుగుణంగా వ్యవహరించాలని వందన్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జానకిప్రసాద్, జిల్లా అధ్యక్షురాలు క్రాకుటూరు పుష్పాంజలి, జిల్లా కార్యదర్శి అశోక్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ టి.కృష్ణ, నియోజకవర్గ అధ్యక్షుడు మహేష్, నియోజకవర్గ కన్వీనర్ వెంకటేశ్వర్లు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శేషాద్రి, లీగల్‌అడ్వయిజర్ జ్యోతి శ్రీనివాసులు, నియోజకవర్గంలోని అన్ని మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జామాయిల్ కర్ర నరికివేతను అడ్డుకున్న గ్రామస్థులు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని తిరుమలాపురంలో అసైన్మెంట్ భూముల్లో జామాయిల్ కర్ర నరికివేతను సోమవారం గ్రామస్థులు అడ్డుకున్నారు. అనంతరం వీఆర్వో రాజేష్‌కు సమాచార మందించటంతో ఆయన అక్కడికి చేరుకొని జామాయిల్ కర్ర నరుకుతున్న కూలీలను పంపించేశారు. వివరాల మేరకు తిరుమలాపురంలో కొందరు పేదలకు గతంలో ప్రభుత్వం అసైన్మెంట్ భూములను మంజూరు చేసింది. ఆ పొలాలను కొందరు రైతులు జామాయిల్ సాగు చేసుకొనేందుకు 10 ఏళ్ల లీజు కింద ఒక వ్యక్తికి అప్పగించారు. లీజుకు పొలాలు తీసుకున్న వ్యక్తి పొలాల్లో జామాయిల్ సాగు చేశాడు. రీ సర్వేలో భాగంగా పొలాల హద్దులు మారిపోయి కొందరు రైతులకు ఏపుగా జామాయిల్ పెరిగిన భూములు దక్కగా మరి కొందరు జామాయిల్ చెట్లు సరిగా లేని పొలాలు దక్కాయి. దాంతో జామాయిల్ ఎక్కువగా పెరిగి ఉన్న రైతులు లీజు తీసుకున్న వ్యక్తి జామాయిల్ చెట్లను నరికిస్తుండగా అడ్డుకున్నారు. తమ పొలాల్లో తమ అనుమతి లేకుండా ఎలా చెట్లు నరుకుతారని అడ్డుకున్నారు. అనంతరం వీఆర్వోకు సమాచార మందించటంతో ఆయన అక్కడికి చేరుకొని పొలాల రైతులందరూ హద్దులు ఏర్పాటు చేసుకొనే వరకు జామాయిల్ నరక వద్దని అక్కడ నుంచి పంపించారు.

# ప్రభుత్వ స్థలాల్లో ఆక్రమణలు జరగకుండా పర్యవేక్షించండి

**ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 45 ఫిర్యాదులు : కమిషనర్ వై.ఓ నందన్**



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి, అక్రమ నిర్మాణాలు జరపకుండా నిరంతరం పర్యవేక్షించాలని కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. కమిషనర్ నందన్ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించడం, ప్రభుత్వ స్థలాలలో నిర్మాణాలు చేపట్టడం వంటి చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని, అక్రమ నిర్మాణాలను తొలగిస్తామని స్పష్టం చేశారు. రోడ్లను ఆక్రమిస్తూ వాహనాలకు అడ్డంకిగా ఏర్పాటు చేసుకున్న దుకాణాలను, ఆక్రమణలను అన్ని డివిజన్లలో తప్పనిసరిగా తొలగించి ట్రాఫిక్ నిర్వహణకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అందులో భాగంగా జూబ్లీ హాస్పిటల్ రోడ్డు ప్రాంతం, కొండాయపాలెం గేటు ప్రాంతం, రామలింగాపురం ప్రధాన డ్రైన్ కాలువలపై ఉన్న నిర్మాణాలను తొలగిస్తున్నామని తెలిపారు. నగర పాలక సంస్థలో ప్రజా సమస్యలు పరిష్కర వేదిక లో విభాగాల వారీగా ఇంజనీరింగ్-5, హౌసింగ్-16, టౌన్ ప్లానింగ్-11, రెవెన్యూ-5, పబ్లిక్ హెల్త్-2, ఆప్కాస్-3, అకౌంట్స్-2, ఎస్టాబ్లిష్మెంట్-1, మొత్తం-45 ఫిర్యాదులను అందుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ చెన్నుదు, ఎస్ఈ రామ్మోహన్ రావు, ఈఈ రహమత్ జాని, శేషగిరిరావు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కనకాద్రి, సిటీ ప్లానర్ హిమబిందు, టౌన్ ప్రాజెక్టు ఆఫీసర్ వాసు బాబు, రెవెన్యూ ఆఫీసర్ లు సమ్మద్, శ్రీనివాసులు, మేనేజర్ రాజేశ్వరి, ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరింటెండెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
విలేకర్లు కావలెను
తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.
కావలసిన సెంటర్లు
నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను
మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.
నేటి దినపత్రిక సూర్య కార్యాలయం
మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిడిఐ ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు
9000118811, 9000483583

# నామమాత్రంగా యూరియా మంజూరు



- మధ్యాహ్నానికే పంపిణీ పూర్తి
- యూరియా కోసం ఎగబడ్డ రైతులు
- పంపిణీలో అధికారులు విఫలం
- యూరియా అందక వెనుదిరిగిన రైతులు

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి ప్రాంతంలో రైతులు యూరియా కోసంగత కొన్ని నెలల నుంచి ఇబ్బందులు పడుతున్నారు. తాజాగా శనివారం సాయంత్రం ఉదయగిరి మండల వ్యవసాయ కార్యాలయానికి 18టన్నులు వచ్చింది. వ్యవసాయ అధికారులు సిబ్బంది సోమవారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలోని రైతు సేవ కేంద్రంలో పంపిణీ కార్యక్రమం చేపట్టారు. పంపిణీ ప్రణాళిక బద్ధంగా లేకపోవడంతో అధికారులు పంపిణీలో పూర్తిగ విఫలమైనారనే విమర్శలు వినిపిస్తున్నాయి. మండలానికి యూరియా వచ్చిన విషయాన్ని తెలుసుకున్న మండల రైతులు రైతు సేవ కేంద్రానికి అధిక సంఖ్యలో తరలివచ్చారు. యూరియా కోసం రైతులు క్యూ కట్టారు. వచ్చిన యూరియా మధ్యాహ్నంకే అయిపోవడంతో రైతులు నిరాశతో వెనుతిరిగారు. అధికారులు రెండు ఎకరాలు పైబడిన రైతులకు రెండు బస్తాలు, ఒక ఎకరా పొలం ఉన్నవారికి ఒక బస్తా వంతున పంపిణీ చేశారు. అయితే అధికారులు పంపిణీలో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోకపోవడంతో ఒక్కసారి తీసుకున్న రైతులే మరల మరల వచ్చి తీసుకు వెళ్లారని అందుకే చివరగా ఉన్న రైతులకు అందలేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్తా ధర రూ.266.50 పైసలు వసూలు చేయాల్సి ఉండగా అధికారులు కూలి ఖర్చులతో కలిపి 280 నుంచి 300 వరకు వసూలు చేశారని పలువురు రైతులు బాహాటంగా విమర్శించడం కనిపించింది. ఇప్పటికైనా వ్యవసాయ అధికార లు స్పందించి త్వరగా వచ్చే యూరియానైనా రైతులు అందరికీ సక్రమంగా అందేలా చూడాలని పలువురు అన్నదాతలు కోరుతున్నారు.

## ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై పోరును విజయవంతం చేయండి

▸ కొండా రాజగోపాల్ రెడ్డి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రైతన్నకు బాసటగా ధరలు, ఎరువుల బ్లాక్ మార్కెట్‌పై వైఎస్సార్సీపీ తలపెట్టిన పోరును జయప్రదం చేయాలని ఉదయగిరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కొండా రాజగోపాల్ రెడ్డిఓ ప్రకటనలో కోరారు. 9వ తేదీ ఉదయం 10 గంటలకు కావలిలో బస్టాండ్ నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపట్టడం జరుగుతుందన్నారు. తదుపరి ఆర్డీఓకు వినతిపత్రం సమర్పణ ఉంటుందన్నారు. కనుక మండలంలోని నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు, రైతులు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయవలసిందిగా కొండా రాజగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు.

## ఓట్లేశామన్నా.. మా సమస్యను పరిష్కరించు



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో ఏకిస్నీపురం పంచాయతీ పరిధిలోని చింతలపాలెంలోని బీసీ కాలనీవాసులు తెలుగు దేశం పార్టీపై అభిమానంతో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సేవా కార్యక్రమాలకు ప్రభావితమై కాలనీవాసులందరినీ తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేశామని తెలిపారు. మా గ్రామ సమస్యలు మీరైనా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలంటూ చింతలపాలెం గ్రామస్తులు సోమవారం కన్వీనర్ గూడా నర్సారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో కొద్ది నెలలుగా నెలకొన్న త్రాగునీటి సమస్యను వివరించారు. అలాగే గ్రామంలో కనీస సౌకర్యాలైన రహదారులు లేవని తెలిపారు తమ గ్రామం కనీస సౌకర్యాలు లేకుండా జీవించాల్సి వస్తుందని తెలిపారు. కాలనీలో సుమారు 50 కుటుంబాలు నివసిస్తున్నాయని ప్రతి కుటుంబానికి జీవాలు పశువులు పోషణతో కుటుంబాలను పోషిస్తున్నామని తెలిపారు. తాగునీరు లేక పశువులు మనుషులు జీవాలు మరణించిన సందర్భాలు కూడా ఉన్నాయని తెలిపారు. త్రాగునీటి కోసం ఎక్కడెక్కడో తిరుగుతూ ఒకటి రెండు బిందెలతో కాలం గడుపుతున్నామని తెలిపారు. ఇందుకు స్పందించిన ఆయన తప్పనిసరిగా నేనే మీ గ్రామానికి వచ్చి పరిశీలించి మీ సమస్యలన్నీ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

# కార్పొరేషన్‌కు అద్దె చెల్లించని షాపులు సీజ్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థకు చెందిన స్థానిక సౌదాగర్ మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ షాప్ నెం.11 అద్దె బకాయి రూ.75వేలు ( ఫిబ్రవరి, 2025 నుండి జూలై, 2025 వరకు), పప్పుల వీధి మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ షాప్ నెం.18 అద్దె బకాయి రూ.60,333 (జూన్, 2024 నుండి జూలై, 2025 వరకు) షాప్ నెం.22 అద్దె బకాయి రూ.2,21,052/- (ఏప్రిల్, 2021 నుండి జూలై, 2025 వరకు) షాప్ నెం.24 అద్దె బకాయి రూ.13లక్షలు (ఆగస్టు, 2011 నుండి జూలై, 2025 వరకు) నిర్వాహకులు అద్దె బకాయిలు ఉన్నారు. నిర్వాహకులుగా ఉన్న వారు నెల్లూరు నగరపాలక సంస్థకు బాడుగ చెల్లించకుండా ఉన్నందున, వారికి ఇదివరకే చాలాసార్లు నోటీసులు జారీచేసినా, ఎంతకీ సంబంధిత షాపు నిర్వాహకులు స్పందించకపోవడంతో, నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశాల మేరకు, నిర్వాహకులను మొండి బకాయిలుగా పరిగణించి అధికారులు సోమవారం చర్యలకు ఉపక్రమించారు. నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ ఆదేశాలతో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సి.వి.ఎస్ కిరణ్ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బందితో కలిసి ఆయా షాపులను సీజ్ చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.. భవన యజమానులు, అద్దెదారులు సకాలంలో నగరపాలక సంస్థకు చెందిన అన్ని రకాల పన్నులను వెంటనే చెల్లించి నెల్లూరు నగరపాలక సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సచివాలయ వార్డు అడ్మిన్ కార్యదర్శులు జాషువా, మురళి, శేఖర్, వాసంతి, సిబ్బంది పాల్గొన్నారు.